క్లుప్తంగా

భక్తులకు వాయు శివలింగ దర్శనం



కల్లూరులో ఏర్పాటు చేసిన 20 అడుగుల వాయు శివలింగం

కల్లూరు: మహాశివరాత్రిని పురస్కరించుకుని కల్లూరు పట్టణంలో బ్రహ్మకుమారి మహేశ్వరి ఆధ్వర్యంలో 20 అడుగుల వాయు శివలింగాన్ని భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. అదే విధంగా భారత దేశం నలుమూలల నుంచి 5 వేల కిలోమీటర్ల విస్తీరణంలో వ్యాపించి ఉన్న ద్వాదశి జ్యోతిర్లింగముల నమూనాలను ఒకే చోట దర్శనార్థం ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, పెదకంటి రామకృష్ణ, కాటమనేని రమణయ్య, బ్రహ్మకుమారి సభ్యులు శ్రీకాంత్, శిరీష పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేసిన ఎంపీపీ

కల్లూరు: కల్లూరు సీహెచ్‌సీని శుక్రవారం ఎంపీపీ బీరవల్లి రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రికార్డును పరిశీలించారు. ఇద్దరు వైద్యులు అందుబాటులో లేకున్నా హాజరు పట్టికలో సీఎల్ లేక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ముదిగొండ: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండలంలోని మల్లన్నపాలెంలో లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంజయ్య, రామకృష్ణ, నాగేశ్వరరావు, లింగయ్య, ఉపేందర్, రహ్మతుల్లా పాల్గొన్నారు.

ముగిసిన స్వస్థత ప్రార్థనలు

వైరా: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మూడురోజుల పాటు జరిగిన కృపా పెంతికోస్టు చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్థత సువార్త మహాసభలు గురువారం రాత్రి ముగిసాయి. పాస్టర్ యోహాన్ పాస్టర్ జెర్మియాల పర్యవేక్షణలో కూటాలు జరగ్గా, నిర్మల్‌కు చెందిన పాస్టర్ జయరాజు ప్రతి ఒక్కరూ క్షమాగుణాన్ని కలిగి ఉండాలని బోధించారు. ఈ ప్రార్థనలో వైరా నియోజకవర్గంలోని పలువురు పాస్టర్లు పాల్గొన్నారు .

భూ వివాదంలో ఇద్దరికి గాయాలు

ఏన్కూరు: మండలంలోని నూకలంపాడులో భూవివాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన బోంతు సత్యనారాయణకు, మద్దినేని మన్మథరావు, సీతరామయ్య, పాపయ్య గత కొంత కాలంగా భూవివాదం చోటు చేసుకుంది. ఈ నైపథ్యంలో బొంతు సత్యనారాయణ తమ పొలాలకు నీరు రానియకుండా అడ్డుకుంటున్నారని అతడితో ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో బొంతు సత్యనారాయను అతడి కుమారుడు చంద్రశేఖర్‌ను ముగ్గురు కలసి కొట్టడంతో వారికి గాయాలయ్యాయి. దీంతో సత్యనారాయణ భార్య జయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలపై పట్టు సాధించాలి

చింతకాని: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పట్టు సాధించాలని ఎంఈఓ మోదుగు శ్యాంసన్ సూచించారు. మండలంలోని రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించి ఎగ్జిబిట్లను పరిశీలించాక మాట్లాడారు. ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించేందుకు సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు, దిలీప్, నాగేశ్వరరావు, రజిని, శ్రావణి, అనీల్, పవన్, ఏసుబాబు పాల్గొన్నారు.

టీబీ పేషంట్లకు ఫుడ్ బాస్కెట్ కిట్స్ అందజేత

తల్లాడ: తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి పంపిన టీబీ పేషంట్లకు ఫుడ్ బాస్కెట్ కిట్స్‌ను అందజేశారు. ఈ ఫుడ్ బాస్కెట్‌లో మంచి నూనె, కందిపప్పు, బెల్లం, రైస్, ఇడ్లీ రవ్వ, పల్లీలు, గోదుమపిండి, మిల్క్ పౌడర్‌ను మండల వైద్యాధికారి రత్న మనోహర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ కొత్తా పెద్ద పుల్లయ్య, సూపర్‌వైజర్ సురేష్, ఫార్మాసిస్ట్ రవి, ల్యాబ్ టెక్నీషియన్ ఖాద్రి పాల్గొన్నారు.

జాతరకు వేళాయె..

మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

కాకతీయుల కాలంనాటి శివాలయం



ముస్తాబైన తల్లాడ శివాలయం

తల్లాడ: కాకతీయుల కాలంనాటి శివాలయం. 450 సంవత్సరాల చరిత్ర కల్గిన ఆలయం. శ్రీరాముడు అడుగిడిన ఈ పుణ్యక్షేత్రం ఎంతో ప్రసిద్ధి గాంచింది. తల్లాడ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. స్నానాల లక్ష్మీపురం గ్రామం నుంచి భద్రాచలం వెళ్తూ సీతారాములు ఇక్కడ ఆగి శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారని ప్రాచుర్యంలో ఉంది. అప్పటి నుంచి ఈ శివాలయం వద్ద పూజలు జరుగుతున్నాయి. శివుడి విగ్రహాన్ని ఆలయం ఎదురుగా ప్రతిష్ఠించారు. సాయిబాబా, గణపతి, సుబ్రమణ్యం, వీరభద్రుడు, దుర్గాదేవి, ఆంజనేయుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. 16 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహం 2021 డిసెంబబర్‌లో ప్రతిష్ఠించారు. గత సంవత్సరం నూతన ఆర్చీ, నూతన రాతి ధ్వజ స్తంభం, 12 మంది దేవతా విగ్రహాలు ప్రతిష్ఠించారు. దీంతో పాటుగా నూతనకల్ గ్రామంలోని ఉన్న శివాలయాలు వేడుకలకు ముస్తాబయ్యాయి.

బనిగండ్లపాడులో.. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయాన్ని ముస్తాబు చేశారు. రంగులు వేసి లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరును భక్తులు స్నానాలు ఆచరించేందుకు సిద్ధం చేశారు. 18న రాత్రి 07:35 గంటలకు శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు కాశావజుల నర్సింహామూర్తి తెలిపారు. అదే రీతిలో జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయంగా ఉన్న శ్రీసోమేశ్వరస్వామి ఆలయం, ఎర్రుపాలెంలోని శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత శ్రీచంద్రమౌళేశ్వరస్వామి వారి ఆలయాలతో పాటు రేమిడిచర్ల, ఇనగాలి, వెంకటాపురం, పెద్దగోపవరం, తదితర గ్రామాల్లోని శివాలయాలను ఉత్సవ కమిటీలు ముస్తాబు చేశారు.



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులోని శివాలయం

సత్తుపల్లిలో ముస్తాబైన శివాలయాలు..



వెంగళరావునగర్ శివాలయం

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లిలోని వెంగళరావునగర్, విరాట్‌నగర్, గుడిపాడు, కాకర్లపల్లి, బుగ్గపాడు, తుంబూరు, గంగారం, సదాశివునిపేట తదితర ప్రాంతాలలోని శివాలయాలు ముస్తాబు అయ్యాయి. ఆలయాలలో శనివారం రుద్రాభిషేకాలు, అభిషేకాలు, బిల్లువార్చనలు, అన్నదాన కార్యక్రమాలు, శివపార్వతుల కల్యాణాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

కల్లూరులో 'కాశ్మీర' క్షేత్రం



కల్లూరులోని శ్రీ కాశ్మీర మహాదేవక్షేత్రం

కల్లూరు: మహాశివరాత్రి పర్వదినానికి పట్టణంలోని శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం ముస్తాబైంది. కాకతీయుల కాలంలో వెలసిన ఇక్కడి శివలింగానికి పూజలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతామని భక్తుల నమ్మిక. ఇటీవల ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో దేవాదాయశాఖ ఆధ్వర్యాన కాకతీయ షుగర్స్, భక్తుల సహకారంతో జీర్ణోద్ధరణ చేపట్టారు. ఈమేరకు మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం నుంచి ఆదివారం వరకు ప్రత్యేక నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ ఎస్‌వీడీ.ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ విక్కుర్తి శివలీలకృష్ణ, ఉపాధ్యక్షుడు అబ్బూరి శ్రీధర్‌రావు తదితరులు వెల్లడించారు. ఇక పూజలకు హాజరయ్యే భక్తుల వినోదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయనుండగా, సర్కస్, జాయింట్ వీల్ తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వల్లాపురంలో.. శివాలయం ముస్తాబు



వల్లాపురంలో శివాలయానికి రంగులు వేసిన దృశ్యం

ముదిగొండ: మండలంలోని వల్లాపురంలోని మల్లిఖార్జునస్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవాలయానికి రంగులతో అలంకరించారు. అమ్మపేట, అయ్యగారిపల్లిలోని శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ ప్రధానఅర్చకులు మునగలేటి రమేష్‌శర్మ, వంశీశర్మలు ఏర్పాట్లు పూర్తి చేశారు.



జాతరకు ముస్తాబైన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం

ముస్తాబైన స్నానాల లక్ష్మీపురం రామలింగేశ్వర స్వామి ఆలయం

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం రామలింగేశ్వర స్వామి ఆలయం శివరాత్రి జాతరకు ముస్తాబైంది. ఆలయానికి రంగులు వేయడంతో పాటు విద్యుత్ దీపాల అలంకరణ చలువ పందిళ్లను వేశారు. నీరుపారదల, ఎక్సైజ్, పంచాయితీరాజ్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసుకున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎంఏ రెహమాన్ ఆధ్వర్యంలో సీఐ తాటిపాముల సురేష్ పర్యవేక్షణలో నలుగురు ఎస్సైలు, పది మంది ఏఎస్సైలతో పాటు పలువురు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ చింతనిప్పు రాంబాబు, దేవాదాయశాఖ శ్రీనివాస్‌లు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వేడుకలకు సిద్ధమైన నీలాద్రీశ్వరాలయం..



భవన్నపాలెం అటవీ ప్రాంతంలో ఉన్న నీలాద్రీశ్వరుడి ఆలయం

పెనుబల్లి: మండలందిలోని భవన్నపాలెం అటవీ ప్రాంతంలో ఉన్న నీలాద్రీశ్వరాలయం మహాశివ రాత్రి వేడుకలకు ముస్తాబైంది. ఏటా శివరాత్రి సందర్భంగా లక్షలాదిగా భక్తులు నీలాద్రీశ్వరుడి దర్శనానికి వస్తారు. అటవీప్రాంతంలో నెలకొన్న ఈ ఆలయానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా పశ్చిమగోదావరి జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. ఆదిమ మానవుల కాలం నుండి పూజలందుకుంటూ, కాకతీయుల కాలంలో పునరుద్ధరించబడిన ఈ శివాలయం స్వయంభూలింగంగా ప్రతీతి. సత్తుపల్లి, కొత్తగూడెం, తిరువూరు బస్సు డిపోల నుండి నీలాద్రీశ్వర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు మొదలయ్యాయి. ఇక ట్రాఫిక్ సమస్యలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కల్లూరు ఏసీపీ బి.రామానుజం నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. అలాగే, ఆలయంలో క్యూలైన్లు, తాగునీటి తదితర వసతులు కల్పించినట్లు ఈఓ పాకాల వెంకటరమణ తెలిపారు.

కొలువు తీరిన 'కోటి లింగాల' ఆలయం

కారేపల్లి: కారేపల్లి, ఇల్లందు మండలాల సరిహద్దు ప్రాంతంలో కొలువుతీరిన 'కోటి లింగాల'జాతరకు ముస్తాబైంది. ఈ జాతరకు కారేపల్లి మండలంతో పాటు, ఇల్లందు, టేకులపల్లి, బయ్యారం మండలాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. బుగ్గవాగు ఒడ్డున స్వయంభూగా వెలిసిన శివలింగం, ఆ పక్కనే భూగర్భం నుంచి పైకి ఉబికే జలధార 'కోటిలింగాల'ప్రత్యేకత. ఆలయ ప్రాంగణంలో గజనాథుడుతో ఉన్న శివలింగం, నాగేంద్రుడు, సాలెపురుగు, భక్తకన్నప్ప వివిధ ఆకృతులతో ఉన్న విగ్రహాలు భక్తులను తన్మయత్వంలో ముంచనున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు అన్ని ఏర్పాట్లను చేశారు.



జాతరకు ముస్తాబైన కోటిలింగాల ఆలయం

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



విద్యార్థులకు ఫైళ్లు అందజేస్తున్న తహసీల్దార్ ఖాసీం, ఎంపీడీఓ అశోక్, ఎంఈఓ జయరాజ్

ఏన్కూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తహసీల్దార్ ఎస్‌కే.ఖాసీం కోరారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థుల ఆటపాటలో అందరిని అలరించారు. విద్యార్థులకు ఫైళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బయ్యారపు అశోక్, ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్, ప్రత్యేకాధికారి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ..

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ మహ్మద్ నవాబ్‌పాషా తెలిపారు. మండలంలోని నాగులవంచ, చినమండవ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు బాలాజీ ఎస్టేట్స్ అధినేత అందజేసిన పరీక్ష ప్యాడ్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, మధుసూదన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోటా పోటీగా ర్యాలీలు

వైరా/కొణిజర్ల: సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బీఆర్‌ఎస్ వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ వర్గీయులు పోటా పోటీగా ర్యాలీలు నిర్వహించారు. ఇరు వర్గాల వారు వైరా నుంచి కొణిజర్ల మీదుగా తనికెళ్ల వరకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ బల ప్రదర్శన చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి కార్యకర్తలు తరలి రావడం ఇద్దరూ వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

కేసీఆర్‌తోనే సంక్షేమం సాధ్యం..

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల వ్యాప్తంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కార్యకర్తలు రక్తదానాలు, వృద్ధులకు అన్నాదానం, రోగులకు పాలు, పండ్లు తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేసీఆర్‌తోనే సంక్షేమం సాధ్యమన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, రాష్ట్ర ప్రగతిని దేశంలో కూడా అమలు చేయాలని సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. – సాక్షి నెట్‌వర్క్



వైరా: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



మధిర: మధిరలో మొక్క నాటుతున్న రామ్మూర్తి



వైరా: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్



చింతకాని: పార్టీ కార్యాలయంలో.. కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు



తల్లాడలో..



కల్లూరు: ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ హైమావతి

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లిలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ దొడ్డా హైమావతి, సర్పంచ్ రమాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దిరాజు, డాక్టర్ అమీర్‌ఖాన్, సూపర్‌వైజర్ నర్సింహారావు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ముదిగొండ: మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన ఇద్దరు కల్లుగీత కార్మికులు ఇటీవల ప్రమాదవ శాత్తు తాటి చెట్టుపై నుంచి పడి గాయాలు అయ్యాయి. దీంతో జాగృత్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, డాక్టర్ సుజనలు వారికి రూ.10వేలు సాయం అందించారు. కార్యక్రమంలో నరసింహారావుగౌడ్, వెంకట్‌గౌడ్, వాసు, కృష్ణ, రామదాసుగౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, శ్రీనుగౌడ్, సైదులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ పంపిణీ

తల్లాడ: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నారుగూడెం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దివ్యాంగుడైన గొడ్ల నిఖిల్‌కు వీల్‌చైర్ అందజేశారు. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ మమత చేతుల మీదుగా వీల్‌చైర్ అందించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెనిగళ్ల రవి, నరసింహారావు, భాగ్యమ్మ, రషీద్, చంద్రకాని, నవీన్, శీతారామయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీసీసీబీ బ్యాంక్, నాబార్డు ఆధ్వర్యంలో శుక్రవారం డిజిటల్ లావా దేవీలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కళా రూపాల ద్వారా కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నరసింహారావు, నాబార్డ్ కౌన్సిలర్ మురళీమోహన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని పాతసెంటర్ హైస్కూల్‌లో శుక్రవారం పది చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమాన్ని మండల విద్యానోడల్ అధికారి ఎస్.రాజేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు రత్నాకర్, రవిచంద్ర, రమణమ్మ, నర్సింహారావు పాల్గొన్నారు.

రాజకీయాల్లో వ్యక్తిత్వం అవసరం

వైరా: రాజకీయాల్లో వ్యక్తిత్వం తప్పనిసరని, అది కోల్పోతే తిరిగి సంపాదించుకోలేమని వైరా ఎమ్మెల్యే రాములునాయక్ అన్నారు. వైరాలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి డబ్బుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను వదిలివెళ్లిన వారు పార్టీలోకి తిరిగి రావాలని సూచించిన ఆయన, నిన్నమొన్నటి వరకు పార్టీ పదవులు అనుభవించి పొంగులేటి పిలవగానే వెళ్లిన వారు వ్యక్తిగత విమర్శలు చేయొద్దని హితవు పలికారు. వైరాలో మూడు తరాలుగా రాజకీయాలు చేస్తున్న బొర్రా కుటుంబానికి పార్టీ రాష్ట్ర స్థాయి పదవి కట్టబెడితే ఇప్పుడు పార్టీని వీడడంపై ఆలోచించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, కవిత, నాయకులు మోహన్‌రావు, బుజ్జి, కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

ఘనంగా న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న డీఈఓ సోమశేఖరశర్మ



నృత్యం చేస్తున్న విద్యార్థులు

వైరా: వైరా శాంతినగర్‌లోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతం వివిధ పోటీలలో ప్రతిభ కనబర్చిన బాల బాలికలను జ్ఞాపికలు అందజేశారు. మరొక అతిథి వైరా ఏసీపీ రహమాన్ విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. పాఠశాల కరస్పాడెంట్ డాక్టర్ భూమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపల్ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ మాధ్యు, ఏఓ నరసింహారావు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు..

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫౌండర్, చైర్మన్ కే.ఎస్.రవికుమార్ తెలిపారు. సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల 22వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.హరికృష్ణ అధ్యతన ఏర్పాటుచేసిన సమావేశంలో రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశాక మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదివితే మంచి ఉద్యోగాలు సొంతమవుతాయని చెప్పారు. 'మిస్ట్'కళాశాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, యజమాన్య సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్లు కందిమళ్ల కృష్ణారావు, డాక్టర్ ఎల్‌వీఆర్.దీక్షితులు, ప్రిన్సిపాళ్లు టి.సత్యనారాయణ, ఎం.అజయ్‌కుమార్, కళాశాల వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు ప్రభాకర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న రవికుమార్

క్యాలెండర్లు ఆవిష్కరణ

కొణిజర్ల: తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం కొణిజర్ల దొండపాటి భవన్‌లో ఆ సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, సీపీఐ జిల్లా నాయకులు బాబు, మండల కార్యదర్శి రమేష్, నాయకులు వెంకన్న, రాంబాబు, సీతారాములు, సుదర్శన్, లక్ష్మీనారాయణ సోమయ్య, పుల్లయ్య, మల్లయ్య, సక్రు, రాజా తదితరులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను జయప్రదం చేయండి

కొణిజర్ల: డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చేపట్టే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లలిత పిలుపునిచ్చారు. కొణిజర్ల మండలం రామనర్సయ్యనగర్‌లో శుక్రవారం ఆ సంఘం మండల కమిటీ సమావేశం మండలాధ్యక్షురాలు తడికమళ్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నీల, భారతి, అంజలి, మరియమ్మ, లాలి, తిరపమ్మ, సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.